# వేతన సవరణలో ఆప్షను ఇవ్వటంలో ఉన్న కొన్ని సందేహాలు-సమాధానాలు

## టి.ఎం. నుండి టి.టి.ఏ.గా ప్రమోషన్ పొందినవారు

నాన్ ఎగ్జిక్యూటివ్‌ల వేతన సవరణ ఉత్తర్వులలో క్లాజ్ 3.6 ప్రకారం 1.1.2007 నుండిగానీ, ఆ తరువాత ఇంక్రిమెంటు వచ్చిన తేదీ నుండిగానీ, ప్రమోషన్ పొందిన తేదీ నుండిగానీ ఆప్షను ఇచ్చుకోవచ్చు. దీనివల్ల వచ్చే బెనిఫిట్ ఏమిటన్నది పరిశీలిద్దాం.

ఒక టెలికాం మెకానిక్ టిటిఏగా 1.2.2007న ప్రమోషన్ పొందాడనుకుందాం. అతని బేసిక్ పే 1.1.2007 నాటికి రూ. 5920 అనుకుందాం. టిటిఏగా ప్రమోషన్ పొందిన తరువాత ఆ ఉద్యోగి రూ. 7100 పే స్కేలులో వుంటాడు.

ఈ ఉద్యోగి 1.1.2007 నుండి టి.ఎం. పే స్కేలులో ఆప్షను ఇస్తే అతని కొత్త బేసిక్ 1.1.2007 నాటికి రూ. 13,000 అవుతుంది. 1.2.2007 నాటికి ప్రమోషన్ వల్ల 3% ఇంక్రిమెంటు కలుపుకొని అతని కొత్త బేసిక్ రూ. 13,390 అవ్వాలి. కానీ టిటిఏ కొత్త స్కేలు రూ. 13,600 నుండి ప్రారంభం కావడం వల్ల అతని కొత్త బేసిక్ 1.1.2007 నాటికి రూ. 13,600 అవుతుంది.

కానీ ఇదే ఉద్యోగి టిటిఏ అయిన తేదీ అయిన 1.2.2007 నుండి ఆప్షను ఇస్తే, అతని కొత్త బేసిక్ 1.2.2007 నుండి సవరిస్తారు. అంటే ఈ ఉద్యోగి 1.2.2007 నాటికి టిటిఏగా రూ. 7100 స్కేలులో ఉంటాడు. ఈ రూ. 7100 బేసిక్ 1.2.2007 నాటికి రూ. 15,590 అవుతుంది. కనుక ఈ ఉద్యోగి జనవరి నెలలో పాత బేసిక్‌లోనే ఉండి, ఆ నెల అరియర్సు వదులుకుంటే, రూ. 13,600లకు బదులుగా రూ. 15,590గా కొత్త బేసిక్ వస్తుంది. కనుక అతనికి రూ. 1990లు ఎక్కువ బేసిక్ వస్తుంది. కనుక ఈ ఉద్యోగి అతని ప్రమోషన్ తేదీ నుండి ఆప్షన్ ఇస్తే ప్రయోజనం ఎక్కువ.

ఇలాగే ఓటిబిపి/బిసిఆర్/గ్రేడ్ ఫోర్/ఏసిపి ప్రమోషన్లు 1.1.2007 తర్వాత వచ్చిన ఉద్యోగులు లేదా ఇంక్రిమెంటు 1.1.2007 తర్వాత వున్న ఉద్యోగులు సవరించిన వేతనాలు ప్రమోషన్ పొందిన తేదీ నుండి ప్రయోజనకరంగా ఉందో లేదో సరిచూసుకొని ఆప్షను ఇవ్వవలసి ఉంటుంది.